## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:35 | గురువారం అక్టోబర్ 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# యువ కళాకారుల ప్రతిభకు విస్తృత అవకాశాలు కల్పించాలి

**లలిత కళా అకాడమీ అవార్డుల ప్రదానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**




యువ, వర్ధమాన కళాకారులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు, నూతన మాధ్యమాల్లో ప్రయోగాలు చేసేందుకు విస్తృత అవకాశాలు కల్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 65వ జాతీయ కళా ప్రదర్శనకు ఎంపికైన కళాకారులకు లలిత కళా అకాడమీ అవార్డులను ప్రదానం చేశారు. మూడో ప్రింట్ బియన్నాలే ఇండియా--2026 గ్రాండ్ ప్రైజ్ విజేతలను, ప్రత్యేక ప్రశంసలు పొందిన కళాకారులను కూడా సత్కరించారు.

2లో

## వాయు కాలుష్యం ఎఫెక్ట్..

**మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!**

- దిల్లీ--ఎన్‌సీఆర్‌లో గ్రాప్-1 ఆంక్షలు తక్షణమే అమలు.
- ఏక్యూఐ 179 నుంచి 244కు పెరుగుదల.
- వాయు నాణ్యత 'పూర్' కేటగిరీలోకి.
- హోటళ్లు, రెస్టారెంట్లలో బొగ్గు, కట్టెల వినియోగంపై నిషేధం.



2లో

## అలాంటి కుట్రల్ని సహించేది లేదు..

**దేశం కోసం ఏకం కావాలి: ప్రధాని మోదీ**



దిల్లీ: దేశాన్ని విభజించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. అలాంటి వారిని వదిలిపెట్టేదిలేదన్న సంకల్పం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శత్రువులను దేశమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు. తూర్పు దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

2లో

# పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం:



- పోలీసు శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.. 2028 నాటికి అన్ని ఖాళీలు భర్తీ
- పోలీసు అమరవీరుల పరిహారం భారీగా పెంపు.. హోంగార్డుల ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపునకు ఆదేశాలు
- మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం.. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలు ఒంటరివి కావని, ప్రభుత్వం, పోలీసు శాఖ, తెలంగాణ సమాజం వారికి అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ పోలీసు శాఖను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అమరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేవ్ సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య వంటి పోలీసుల త్యాగాలను మరువలేమని అన్నారు.

2028 నాటికి పోలీసు శాఖలో ఖాళీల భర్తీ

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసు శాఖలో నియామకాలకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారికి ఉపాధి కల్పించడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించామని తెలిపారు. పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లో సిబ్బంది కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

2లో

## అహోబిలంలో విజయదశమి వేడుకలు



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం విజయదశమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.

2లో

# మైసూరు దసరా

**ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం ఎ. రేవంత్ రెడ్డి**



కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

2లో

# కోర్టు తీర్పులను వక్రీకరించేలా గొడ్డలిపార్టీ కుట్రలు:

అమరావతి: లిటిగెంట్లతో అభివృద్ధిని, ఎన్నికలను అడ్డుకోవడమే గొడ్డలిపార్టీ పని అని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. విధ్వంసానికి దిగి.. కోర్టుకు వెళ్లడమనే ఆలోచనలు వారికే వస్తాయని ఎద్దేవా చేశారు. బుధవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ఎన్నికల అభ్యర్థులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు.

"కోర్టు తీర్పులను కూడా వక్రీకరించేలా గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. అనేక విషయాలపై కోర్టుల్లో సుమారు 60 పిటిషన్లు వేశారు. ఆ పార్టీ అధినేత బెంగళూరులో కూర్చొని విధ్వంస రచనలు చేస్తున్నారు. విధ్వంసాలను అడ్డుకుంటే కోర్టులకెళ్లి ఎన్నికలు ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేనివారి ఆలోచనలు ఇలాగే ఉంటాయి. రాజకీయాల్లో జగన్‌లాంటి క్రిమినల్ లిటిగెంట్స్ ఉంటే ప్రమాదకరం. గొడ్డలి పార్టీ అరాచకాలను ప్రజలకు వివరంగా చెప్పాలి"అని సీఎం సూచించారు.



## డంప్‌యార్డుపై పోరు.. ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర



2లో

## విజయవాడలో స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు.. 3 కిలోల బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం



2లో

# సంపాదకీయం

## అల్లా తేరో నామ్, ఈశ్వర్ తేరో నామ్' ఆలాపన గతమేనా?

ఇరవై సంవత్సరాల క్రితం ఒక విద్యా గోష్ఠిలో పాల్గొనేందుకై లాహోర్‌కు వెళ్లాను. శాస్త్రీయ సంగీత గాయకుడిగా పేరు పొందాలని అభిలషిస్తున్న ఒక యువకుడు అక్కడ నాకు పరిచయమయ్యాడు. శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించేందుకు అతడు ప్రతి వారం కరాచీలోని తన ఉపాధ్యాయుడి వద్దకు వెళ్లేవాడు. నాకు సంగీత ప్రతిభ నాస్తి. అయితే హిందుస్థానీ సంగీతంపై విశేష ఆసక్తి ఉన్నది. ఆ స్వరసుధకు నేను జీవితపర్యంతం ప్రగాఢాభిమానిని.

తన సంగీత గురువు ఒక నిర్దిష్ట రాగం గురించి చులకనగా మాట్లాడుతూ, అది హిందువుల రాగమని హేళన చేశారంటూ ఆ యువకుడు చెప్పినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. భారత్‌లోని శాస్త్రీయ సంగీత విద్వాంసులకు అటువంటి దురభిప్రాయాలు లేవని ఆ పాకిస్థానీకి చెప్పేందుకు నాకు మనసురాలేదు. అతడు ఎంతగానో అభిమానించే రోషనారా బేగం, పాకిస్థాన్‌లో స్థిరపడిన తరువాత కూడా శంకర, దుర్గ రాగాలను ఆలపించడం కొనసాగించారనీ చెప్పలేకపోయాను. ఆ రాగాలకు హిందూ దేవతల పేర్లు ఉన్నప్పటికీ ఆమె వాటిని ఆలపించేవారని కూడా అనలేకపోయాను. పాకిస్థాన్‌లో నివసించే సలామత్ అలీఖాన్ గానం చేసిన ఠుమ్రీ 'నదియా కినారే మోరా గావ్' గురించి కూడా నేను ప్రస్తావించి ఉండాల్సింది.

నిన్నటి నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ, నేటి ప్రైమ్ మినిస్టర్స్ మెమోరియల్ లైబ్రరీలో గాంధీకి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను అధ్యయనం చేస్తున్నప్పుడు నాకు లాహోర్‌లో నాటి సంభాషణ గుర్తుకు వచ్చింది. లైబ్రరీలో ఉన్న గాంధీ పేపర్స్ చాలావరకు స్వాతంత్ర్య సమరయోధుడిగా, సాంఘిక సంస్కర్తగా ఆయన చేసిన కృషికి సంబంధించినవే. అయితే ఆశ్చర్యంగా శాస్త్రీయ సంగీత విద్వాంసులతో ఆయన ఉత్తర ప్రత్యుత్తరాలు ఉన్న ఫైల్ ఒకటి నా దృష్టికి వచ్చింది. 1944 నవంబర్‌లో ప్రముఖ హిందుస్థానీ గాయకుడు ఓంకార్‌నాథ్ ఠాకూర్ గాంధీకి రాసిన లేఖ ఒకటి ఆ ఫైల్‌లో ఉంది. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ ఆఫ్ మ్యూజిక్‌ను ప్రారంభించేందుకు మహాత్ముని సహాయాన్ని కోరుతూ ఠాకూర్ రాసిన లేఖ అది. 'ప్రతిపాదిత ఫ్యాకల్టీ భారతీయ శాస్త్రీయ సంగీతంలోని సమస్త సంప్రదాయాలను క్రమబద్ధంగా అధ్యయనం చేస్తుంది. ఏ శైలి పట్లా ఎటువంటి పక్షపాతం లేదా వివక్ష చూపడం జరగదు. భారతీయ సాంస్కృతిక జీవనంలో సంగీతానికి ఉన్న ప్రముఖ స్థానం, భారతీయ నాగరికతలో మిళితమైన వివిధ ప్రవృత్తులు, ధోరణులను సమన్వయం చేయడంలో శాస్త్రీయ సంగీతానికి ఉన్న విలువ, ప్రాధాన్యం అందరికీ తెలిసినవే'నని ఠాకూర్ పేర్కొన్నారు.

ఠాకూర్ ప్రతిపాదనను విస్తరిస్తూ దక్షిణ భారతీయ సంగీతవేత్త పరూర్ సుందరం అయ్యర్ రాసిన లేఖ కూడా ఆ ఫైల్‌లో ఉన్నది. కర్ణాటక సంగీత విద్వాంసుడు అయిన ఈ మలయాళీ, విష్ణుదిగంబర్ పలూస్కర్ నెలకొల్పిన 'గాంధర్వ మహా విద్యాలయం' అనే సంగీత పాఠశాలలో బోధించేందుకు అప్పట్లో బొంబాయిలో ఉన్నారు. ఆ పాఠశాలలో ఓంకార్‌నాథ్ ఠాకూర్, నారాయణరావు ఖరే మొదలైనవారు అయ్యర్ సహచర అధ్యాపకులు. ఖరే ఆ తరువాత గాంధీజీ సబర్మతి ఆశ్రమంలో సంగీత ఉపాధ్యాయుడిగా ఉన్నారు. 1944 నవంబర్ 7న గాంధీజీకి అయ్యర్ రాసిన లేఖలో సంగీత సంప్రదాయాల అధ్యయనంలో తన ఆసక్తులు, సంగీతవేత్తగా తన శిక్షణ నేపథ్యాల గురించి రాస్తూ... '1927లో కాంగ్రెస్ మహాసభ సందర్భంగా మీరు మద్రాసులో ఉన్నప్పుడు, మిమ్ములను నా వయొలిన్‌తో ఉల్లాసపరిచిన గౌరవం నాకు దక్కింది' అని పేర్కొన్నారు. ఆ తరువాత ఇలా రాశారు-- 'భారతదేశానికి ఒక సంగీత విశ్వవిద్యాలయం అవసరం. దానిని ఏర్పాటు చేయడమనేది చాలా సంవత్సరాలుగా జరుగుతున్న వివిధ సంగీత మహాసభల కార్యక్రమాలకు తలమానికం అవుతుంది. కనుక ఒక సంగీత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మీరు తోడ్పడాలి'. అయ్యర్ ఇంకా ఇలా రాశారు-- 'మీ ఆశీస్సులు ఉంటే ఏదైనా గొప్పగా సఫలమవుతుంది. హిందువులు, ముస్లింల మధ్య సహోదరభావాన్ని నెలకొల్పేందుకు సంగీతం ప్రభావశీలంగా తోడ్పడుతుంది. హిందూ, ముస్లిం గాయకులు ఎటువంటి వివాదాలకు తావులేకుండా న్యామత్ ఖాన్ (సదారంగ గా సుప్రసిద్ధుడు), కబీర్, తులసి, మీరా గీతాలను గానం చేస్తున్నారు'. అయ్యర్ తన లేఖను ఇలా ముగించారు-- 'మహాత్మాజీ త్వరలోనే సంగీత విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి, మన మహోదాత్త సంగీత సంస్కృతి గౌరవాన్ని కాపాడతారని ఆశిస్తున్నాను. విశ్వవిద్యాలయం ప్రారంభమైన వెంటనే హిందూ ముస్లిం ఐక్యత సత్వరమే విస్తరిస్తుంది. మనకు శీఘ్రగతిన స్వరాజ్యం సిద్ధిస్తుంది'.

ఓంకార్‌నాథ్ ఠాకూర్ భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ఒక సమన్వయకర్తగా అభివర్ణించగా అయ్యర్ అది హిందూ--ముస్లిం ఐక్యతకు ఒక ముఖ్య సాధనమని స్పష్టంగా పేర్కొన్నారు. అయ్యర్ తన సొంత జీవితానుభవాలతోనే ఈ మాట చెప్పారు (కిరాణా ఘరానా ఉస్తాద్ అబ్దుల్‌కరీమ్‌కు ఆయన గొప్ప అభిమాని మాత్రమే కాకుండా బాగా సన్నిహితుడు కూడా). దురదృష్టవశాత్తూ అయ్యర్ లేఖకు గాంధీ ప్రత్యుత్తరమిచ్చిన దాఖలాలు కనిపించలేదు. ఠాకూర్ లేఖకు మాత్రం క్లుప్తంగా సమాధానమిచ్చారు. రాజకీయ ప్రాపకం, కార్పొరేట్ నిధులతో సంగీతం వర్ధిల్లదని, ఒక సంస్థలో సహజసిద్ధంగా మాత్రమే ఆ గాంధర్వ కళ వికసిస్తుందని, ఈ విషయంలో రవీంద్రుని శాంతినికేతన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఠాకూర్‌కు గాంధీ సూచించారు.

గాంధీ 1948లో కీర్తిశేషుడు అయ్యారు. రెండు సంవత్సరాల అనంతరం బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ ఆఫ్ మ్యూజిక్ (సంగీత అధ్యయన విభాగం) ఏర్పాటయింది. ఓంకార్‌నాథ్ ఠాకూర్ ఆ ఫ్యాకల్టీ ప్రధానాచార్యుడు. అదే కాలంలో సుందరం అయ్యర్ మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా సంగీత అధ్యయనాలను సమున్నతం చేస్తున్నారు. ఇదిలావుండగా కర్ణాటక సంగీత సంప్రదాయంలో సుశిక్షితురాలు, యువ వాయులీన (వయొలిన్) విద్వాంసురాలు ఒకరు ఠాకూర్ విద్యార్థి అయ్యేందుకు బనారస్‌కు వెళ్లారు. ఆయన మార్గదర్శకత్వంలో సంగీత శిఖరాలను అధిరోహించడమే ఆ యువ సంగీత విద్వాంసురాలి లక్ష్యం. ఆ గాంధర్వి ఎన్.రాజం. అష్టపదుల వయసులో ఉన్న రాజం ఇప్పటికీ సంగీత కచేరీలు నిర్వహిస్తూ స్వరలయల రసికులను అలరిస్తున్నారు. సజీవ భారతీయ శాస్త్రీయ సంగీతకారులలో మహోన్నత వాద్య విద్వాంసురాలిగా ఎన్.రాజంకు సువిఖ్యాతి ఉన్నది.

బనారస్‌లో నివసిస్తున్న ఈ తమిళ మహిళ... ఆ పుణ్యక్షేత్ర స్థానికుడు, గంగామాయి బిడ్డ అయిన బిస్మిల్లాఖాన్‌తో కలిసి కొన్ని మరపురాని జుగల్బందీలను నిర్వహించారు. హిందూ ముస్లింల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో సంగీతం ఎంత శక్తిమంతమైన పాత్ర పోషిస్తుందో చెప్పడానికి రాజం--బిస్మిల్లా సంయుక్త కచేరీలే (యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్నాయి) అద్భుత నిదర్శనాలు. హిందుస్థానీ సంగీతానికి షహనాయి ఎలాంటిదో కర్ణాటక సంగీతానికి నాదస్వరం అలాంటిది. బిస్మిల్లాఖాన్ సంగీత సరస్వతికి దక్షిణ భారత ప్రతిరూపం నాదస్వర విద్వాంసుడు షేక్ చిన్న మౌలానా. మౌలానా సాహెబ్ దేవాలయ పట్టణమైన శ్రీరంగంలో నివసిస్తూ నిత్యం నాదస్వర వాద్యంతో దైవార్చన చేస్తుండేవారు. గాంధీకి రాసిన లేఖలో పరూర్ సుందరం అయ్యర్ కొనియాడిన మత సామరస్యానికి ఇది మరొక నిదర్శనం.

భారతీయ శాస్త్రీయ సంగీత జగత్తులోని విశిష్ట మానవీయ అంశం మత సామరస్యం మరే ఇతర రంగంలో కంటే శాస్త్రీయ సంగీతంలోనే హిందువులు--ముస్లింలు పరస్పర సోదరభావంతో జీవించారు, కలిసి శ్రమించారు. సప్తస్వరాల సృజనసాధనల్లో కలిసికట్టుగా ద్రష్ట, స్రష్టలుగా వెలుగొందారు. హిందువులు అయిన మహోన్నత సంగీతవేత్తలు ముస్లిం ఉస్తాద్‌ల మార్గదర్శకత్వంలో సుశిక్షితులై వారికి ఎంతగానో రుణపడి ఉన్నారు. కేసరిబాయి కేర్కర్‌కు అల్లాదియా ఖాన్ ఎలాంటివారో, లేదా అల్లావుద్దీన్‌ఖాన్ పండిట్ రవిశంకర్‌కు ఎలాంటివారో శాస్త్రీయ సంగీత రసికులందరికీ తెలుసు. ముస్లింల సంగీత సృజన పద్ధతులపై హిందూ సంగీతవేత్తల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఉదాహరణకు ఆగ్రా ఘరానా విద్వాంసులు షరాఫత్, లతాఫత్ హుస్సేన్‌ఖాన్?లు యమన్ రాగంలో గానం చేసిన కృతులను వినండి.. అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతినిచ్చే గానలహరులవి. వాటిలో ఒకటి 'దర్శన్ దేవో శంకర్ మహాదేవా'. ఆ కృతి ఆలాపనతో ఆ ముస్లిం గాయకులు హిందూ దేవుడైన శివుడిని తన దివ్యరూపాన్ని సాక్షాత్కరింపజేయమని ప్రార్థిస్తారు.

మన సంగీత సంప్రదాయాల విశాల, సమ్మిళిత సంస్కృతిని దేశ విభజన విచ్ఛిన్నం చేసింది. ఈ సాంస్కృతిక నష్టం మొదట పాకిస్థాన్‌లో వాటిల్లింది. శాశ్వతమైన నష్టమది.

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం:

మొదటిపేజీ తరువాయి

### అమరుల కుటుంబాలకు భారీగా పరిహారం పెంపు

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియాను తమ ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే గౌరవమని స్పష్టం చేశారు.

గతంలో వివిధ హోదాల్లో పనిచేసే పోలీసు సిబ్బందికి అందించే పరిహారాన్ని పెంచిన వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించారు.

- కానిస్టేబుళ్లు:లి రూ.40 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు:లి రూ.45 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- ఎస్ఐలు: రూ.45 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
-ఇన్‌స్పెక్టర్లు: రూ.50 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు:లి రూ.50 లక్షల నుంచి రూ.1.50 కోట్లకు పెంపు.
- ఎస్పీ, ఐపీఎస్ అధికారులు: రూ.1 కోటి నుంచి రూ.2 కోట్లకు పెంపు.

హోంగార్డుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.

పోలీసుల పిల్లలకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

పోలీసు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించామని చెప్పారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిమగ్నమైన సమయంలో వారి కుటుంబాల సంక్షేమం, పిల్లల విద్యకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

### ఆధునిక సాంకేతికతతో పోలీసు శాఖ బలోపేతం

కాలంతో పాటు నేరాల స్వభావం మారుతోందని, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖను ఆధునీకరించాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అయితే సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా పోలీసుల్లో మానవీయ దృక్పథం తగ్గకూడదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

### డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

యువత మాదకద్రవ్యాల బారిన పడటం అత్యంత ప్రమాదకరమని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ ఫోర్స్ చేస్తున్న కృషిని, డీజీపీ పనితీరును అభినందించారు.

కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకునేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కార్యకలాపాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

### మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచేందుకు ఈ ఏడాది మార్చిలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.

మహిళలు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు తక్షణ రక్షణ అందించేందుకు ఏప్రిల్‌లో 'స్పందన -- తక్షణ రక్షణ బృందాల'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు.

మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

### మీ బాధలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

పోలీసు అమరవీరుల కుటుంబాలను ఉద్దేశించి ముఖ్యమంత్రి భావోద్వేగంగా మాట్లాడారు. కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరని, కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరని అన్నారు. అయినప్పటికీ, అమరవీరుల కుటుంబాలు తమ బాధలో ఒంటరిగా లేవని భరోసా ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ, సమాజం వారికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణే వారి బలమని, నిజాయితీయే వారి గౌరవమని, ప్రజలకు అందించే భరోసాయే వారికి లభించే గొప్ప గుర్తింపని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు అండగా నిలవాలని, వారి సంక్షేమానికి, కుటుంబాల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగించాలని, శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం ఎ. రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్ర పండుగగా ప్రసిద్ధి చెందిన ఈ ఉత్సవాల్లో భాగంగా మైసూరు రాజభవనం ఎదుట నిర్వహించిన జంబూ సవారిని ఆయన వీక్షించారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు హాజరైన రేవంత్ రెడ్డి, దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులతో కలిసి ఉత్సవాలను తిలకించారు. మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా సాగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కన్నడ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక బృందాలు ఊరేగింపులో పాల్గొన్నాయి. కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణలు, ఉత్సవ వైభవం మైసూరు దసరా ప్రత్యేకతను చాటిచెప్పాయి. జంబూ సవారికి హాజరయ్యే ముందు సీఎం రేవంత్ రెడ్డి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక నాడ హబ్బగా పేరొందిన మైసూరు దసరా ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావం, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ వేడుకలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తుండగా, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖుల హాజరుతో ఉత్సవాలకు మరింత ప్రాధాన్యం చేకూరింది.

## విజయవాడలో స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు.. 3 కిలోల బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: నగరంలో గోల్డ్ స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టయింది. విజయవాడ శివారులో డీఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఓ వాహనంతో పాటు బస్సులో అక్రమంగా తరలిస్తున్న విదేశీ కరెన్సీ, బంగారం పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.5.84 కోట్లుగా అంచనా వేస్తున్నారు. బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు బంగారం తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. స్కార్పియో వాహనంలోని రహస్య అరలో ఉన్న 60వేల అమెరికన్ డాలర్లు, 21,500 యూరోలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ వైపు బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు బంగారం క్యారియర్లను అరెస్ట్ చేశారు.

## యువ కళాకారుల ప్రతిభకు విస్తృత అవకాశాలు కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ పురస్కార ప్రదానోత్సవం భారతీయ కళా వారసత్వం, సాంస్కృతిక వైవిధ్యం, సమకాలీన సృజనాత్మకతకు వేడుకగా నిలుస్తోందన్నారు. కళ అనేది చిత్రాలు, శిల్పాలు, ఇతర మాధ్యమాల్లో రూపొందించిన కృతులకే పరిమితం కాదని, మన సంస్కృతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. గత జ్ఞాపకాలు, వర్తమాన అనుభవాలు, భవిష్యత్తు ఆకాంక్షలను కళ ఆవిష్కరిస్తుందని తెలిపారు. సమాజాన్ని, మన కాలాన్ని కొత్త దృక్కోణంలో అర్థం చేసుకునేందుకు కళ దోహదపడుతుందన్నారు.మారుమూల ప్రాంతాల్లోని సంప్రదాయ కళాకారులకు నూతన సాంకేతికతలు, సమకాలీన కళా పద్ధతుల్లో శిక్షణ అందించాలని సూచించారు. తద్వారా వారు విస్తృత వేదికలపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతోపాటు పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు.కళాకారులకు సృజనాత్మక అవకాశాలతోపాటు ఆర్థిక సహాయం, విస్తృత మార్కెట్ సదుపాయం, కళా సేకరణదారులతో పరిచయాలు అవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు. కళాఖండాల విక్రయాలను ప్రోత్సహించేందుకు లలిత కళా అకాడమీ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు.కళ గ్యాలరీలకే పరిమితం కాకుండా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, సమాజంలోని విస్తృత వర్గాలకు చేరాలని ఆకాంక్షించారు. యువ కళాకారుల సృజనాత్మక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సంబంధిత వర్గాలన్నీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వాయు కాలుష్యం ఎఫెక్ట్..

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో 'సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (జూఖావీ)' ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది. ఢిల్లీ – ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్–1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన ఢిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

ఢిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్‌ఏపీ–1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రాప్–1 కింద హోటళ్లు, రెస్టారంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగం నిషేధం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డీజిల్ జనరేటర్ల వాడకానికి అనుమతించడం వంటి ఆంక్షలను అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

## అలాంటి కుట్రల్ని సహించేది లేదు..

మొదటిపేజీ తరువాయి

"దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. శత్రువు ఎంత శక్తిమంతుడైనా సత్యం, మానవతతో నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుంది. భారతీయ తాత్విక చింతనలో దసరా స్ఫూర్తి ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. దసరా వేడుకలు దేశమంతటినీ ఏకం చేస్తాయి. సుపరిపాలనకు రామరాజ్యం విజయవంతమైన నమూనా. మనందరి ముందు వికసిత్ భారత్ అనే లక్ష్యం ఉంది. ఈ లక్ష్య సాధనకు రాముడి నుంచి స్ఫూర్తి పొందాలి. కష్టాలు మన ప్రయాణాన్ని అడ్డుకోలేవని శ్రీరాముడే ప్రవచించారు. రామరాజ్యంలో ఎవరిపట్లా వివక్ష ఉండదు. అందరికీ సమాన అవకాశాలు, న్యాయం లభిస్తాయి. అధికారం అంటే పాలించడం కాదు.. ప్రజా సంక్షేమాన్ని చేకూర్చడం.. ఇదే శ్రీరాముడి ఆదర్శం" అని మోదీ తెలిపారు.

దేశ ప్రయోజనాల కోసం అన్ని సంస్థలు, రాజకీయ పార్టీలు ఏకం కావాలని, శత్రువులపై కలిసి పోరాడాలని ఈ సందర్భంగా ప్రధాని పిలుపునిచ్చారు. ఎదురయ్యే సంక్షోభం ఎంత పెద్దదైనా లేదా ఎంత కష్టమైనదైనా సరే.. ఎవరూ ఇతరులపై ఆధారపడి కూర్చోకుండా తమ సొంత శక్తిని గుర్తుంచుకోవాలన్నారు. సంకల్పాన్ని శక్తిగా మార్చుకొని కఠోర శ్రమతో పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు.

## అహోబిలంలో విజయదశమి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం విజయదశమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ప్రహ్లాద వరద స్వామి , శ్రీదేవి, భూదేవి, అమృతవల్లి అమ్మవారిని ఆలయ ముఖ ద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం జరిపారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూప దీపాలతో మహా మంగళహారతి అందించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి జమ్మి చెట్టు ఉత్సవం నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

## డంప్‌యార్డుపై పోరు..

### ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

# ఘనంగా ముగిసిన భద్రకాళీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**●విజయదశమి రోజున 60 వేల మందికి పైగా భక్తుల దర్శనం**
**●భద్రేశ్వర స్వామితో అమ్మవారి కల్యాణం**

**హనుమకొండ అక్టోబర్ 21 (జనసముద్రం)**

వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ఘనంగా ముగిశాయి. విజయదశమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కలశోద్వాసన, అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజావరోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. విజయదశమి రోజున దాదాపు 60 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు శమీ వృక్షానికి పూజలు నిర్వహించి, జమ్మి ఆకులను పరస్పరం పంచుకున్నారు.ప్రముఖుల ప్రత్యేక పూజలు

విజయదశమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ఐపీఎస్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయగం తదితరులు ఉన్నారు. ఈ రోజు ఉభయదాతలుగా రత్న హోటల్ అధినేతలు పింగిళి సంపత్ రెడ్డి, సునీత దంపతులు



వ్యవహరించారు.వైభవంగా భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణం

బుధవారం మధ్యాహ్నం అమ్మవారికి శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7.30 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు భగవత్ప్రసాదంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు.కల్యాణ మహోత్సవానికి ఉభయదాతలుగా మంచాల శ్రీకాంత్--కవిత దంపతులు, మంచాల నవీన్--స్వప్న దంపతులు, యాదా కిషన్--శోభ దంపతులు, రేగూరి ఆంజనేయులు--సరళ



దంపతులు వ్యవహరించారు.భక్తులకు సేవలందించిన భక్తసేవా సమితి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పది రోజులపాటు శ్రీ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ భక్తసేవా సమితి నిర్వహించిన ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.ఉత్సవాల విజయవంతానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఆలయ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, కల్లూరి పవన్ కుమార్, కటకం రాములు, కారెంగుల సురేష్ బాబు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, చిదర అంజనీదేవి, మాడిశెట్టి సతీష్, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చంద్ భంగ్, చింతలపణి వాసవి రెడ్డి, మోతుకూరి మయూరి, ఎక్స్ అఫీషియో సభ్యుడు పార్నంది నర్సింహామూర్తి, కార్యనిర్వహణాధికారి రామల సునీత తదితరులు ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

# వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా త్రిశూల స్నానార్చన

**●రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన రుద్రేశ్వరి అమ్మవారు**

**హనుమకొండ, అక్టోబర్ 20(జనసముద్రం)**

విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మంగళవారం త్రిశూల స్నానార్చన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఆశ్వయుజ శుద్ధ దశమి సందర్భంగా ఆలయంలో ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విజయదశమి కృత్యాలు, అపరాజిత పూజ, ఆయుధ పూజ, శమీ పూజ, చతుష్షష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్రేశ్వరి అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా అలంకరించి నీరాజన మంత్రపుష్పాలు, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఉత్సవ సమాప్తి కలశ ఉద్వాసన అనంతరం హంస వాహనంపై అమ్మవారిని మంగళ వాయిద్యాలు, మంగళహారతులు, దుర్గామాత ధ్వజాలతో ఊరేగింపుగా ప్రాచీన కాకతీయుల కోనేరు వద్దకు తీసుకెళ్లారు. మహిళలు, భక్తులు



జయజయధ్వానాలు చేస్తూ ఉత్సవంలో పాల్గొన్నారు. కోనేరు వద్ద వేదమంత్రాల నడుమ జలక్రీడోత్సవం, త్రిశూల స్నానార్చనను వైభవంగా నిర్వహించారు.గంగమ్మ జలాలను భక్తులపై చల్లుతూ అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.దసరా పండుగకు విజయదశమి అనే పేరు ప్రసిద్ధి.పూర్వకాలంలో చక్రవర్తులు ఈ రోజును శుభప్రదమైన ఘడియగా భావించి జైత్రయాత్రలు ప్రారంభించడంతోపాటు ఆయుధ పూజలు నిర్వహించేవారు. కొత్త కార్యక్రమాలు, శుభకార్యాలు ప్రారంభించడానికి కూడా విజయదశమిని విశేషమైన రోజుగా



భావిస్తారు.ఆదిపరాశక్తి వివిధ రూపాలైన రాజరాజేశ్వరి, మహాకాళి, గాయత్రి, దుర్గాదేవి, సరస్వతీ దేవి రూపాల్లో అమ్మవారిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత.సాయంత్రం వేలాది మంది భక్తులకు చిత్రాన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడంతోపాటు జమ్మి వృక్ష పత్రాలను అందజేశారు.ఈ త్రిశూల స్నానార్చన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దేవన విష్ణువర్ధన్ రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు పల్లం రమేష్, కోన శ్రీకర్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, దత్త కుమార్ శర్మ, ప్రణవ్ తదితరులు పాల్గొని వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో నీటి విద్యుత్ పొదుపుపై అవగాహన

**నీటి వృథాను అరికట్టాలి విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి: దేవత్‌పల్లి సర్పంచ్ ముదిగొండ ఏసు**

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 21**

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేవత్ పల్లి గ్రామంలో నీటి విద్యుత్ పొదుపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టనుంది నీటి వృథాను అరికట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించనుంది. భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ పేర్కొంది.ముఖ్యంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీరు వృథాగా బయటకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఇంట్లో నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా విద్యుత్ వృథాను



అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించనున్నారు. గ్రామంలోని వీధి దీపాలను అవసరమైన సమయాల్లోనే వినియోగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ బోరు మోటార్ల వద్ద విద్యుత్ ను అవసరానికి తగిన విధంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా దేవత్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం విద్యుత్ అవసరాలను నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు రైతులు ప్రతి కుటుంబం నీటి విద్యుత్ పొదుపు కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.నీరు విద్యుత్ భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమైన విలువైన వనరులని వాటిని బాధ్యతాయుతంగా వినియోగించినప్పుడే రాబోయే రోజుల్లో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోగలమని సర్పంచ్ ముదిగొండ ఏసు తెలిపారు. నీటిని కాపాడుకుందాం విద్యుత్‌ను పొదుపు చేద్దాం భవిష్యత్తు తరాలకు విలువైన వనరులను అందిద్దాంఅనే లక్ష్యంతో గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు

# దసరా శుభాకాంక్షలు తెలిపిన సామ మహేందర్

**●సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో ఆత్మీయ భేటీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 21)జనసముద్రం**

దసరా పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలను కూడా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు





మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ విజయదశమి శుభాలు కలగాలని కోరుకున్నారు.దసరా పండుగ సందర్భంగా వాహన పూజ అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలు ఒకేచోట కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని సామ మహేందర్ రెడ్డి తెలిపారు. ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఉన్న ఆప్యాయత, సోదరభావం ఆత్మీయ వాతావరణాన్ని మరింత పెంచాయని పేర్కొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే

**జన సముద్రం న్యూస్ అశ్వరావుపేట.**

లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మరియు అవసరమైన వారికి టెస్ట్ నిర్వహించి ఆపరేషన్ అందించే విధంగా లైన్స్ క్లబ్ అశ్వరావుపేట వారు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో మండలం నుంచి సుమారు 200 మంది వచ్చి కంటి చెకప్ చేయించుకొని మందులు తీసుకొని వెళ్ళినారు.ఇందులో 30 మంది వరకు కంటి ఆపరేషన్ కు సెలెక్ట్ అయినారు.వారిని అశ్వరావుపేట లైన్స్ క్లబ్ వారు వైరా కంటి ఆసుపత్రికి ఈనెల 24వ తారీఖున పంపించి ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం స్థానిక టీవీఎస్ షోరూం మరియు ఆదిత్య చిన్న పిల్లల ఆసుపత్రి సహకారంతో కాంటాక్ట్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని లైన్స్ క్లబ్ కార్యక్రమాలను మరియు భవిష్యత్తులో కావలసినటువంటి వసతులు మరియు భావనానికి కావాల్సిన కేటాయిస్తానని హామీ ఇచ్చినారు. సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ. కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు



లక్కినేని నరేంద్రబాబు, సెక్రటరీ బలమూరి సూర్యారావు, ట్రెజరర్ జూపల్లి బ్రహ్మారావు, యూఎస్ ప్రకాష్ రావు, మరియు సీనియర్ లయన్స్ కోటగిరి మోహన్ రావు, కొఠారి చలపతిరావు, కంచర్ల రామారావు,చీమకుర్తి వెంకటేశ్వరరావు, చీమకుర్తి చక్రం, సుబ్బారావు, చంటిబాబు, పెన్నాడ శ్రీనివాసరావు, కంచర్ల భాస్కరరావు, సమయమంతుల మహేశ్వర రావు,మరియు లయన్ కంటి వైద్యులు వైరా కాప మురళీకృష్ణ, డాక్టర్ రవి చంద్ర, మరియు వారి సిబ్బంది వైద్య బృందం వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

# మౌలాలిలో ఘనంగా జమ్మిచెట్టు పూజ, రావణ దహనం





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 20**

మల్కాజిగిరి–మౌలాలి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలాలిలోని భారత మాతా భజన్ మందిర్ ఆధ్వర్యంలో జమ్మిచెట్టు పూజ, రావణ దహనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహనం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోతుల ఉమామహేశ్వరి, పోతుల వినోద్ యాదవ్, వెంకటేశ్వరరావు, సుంకు శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మంద భాస్కర్ చందు తదితరులు హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్కాజిగిరి అజయ్, మౌలాలి మైనారిటీ ప్రెసిడెంట్ షకీల్ నాయుడు, అనిత, పద్మావతి, కాసింబి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, జమ్మిచెట్టు పూజ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

భారత మాతా భజన్ మందిర్ అధ్యక్షుడు బెజ్జంకి గురు, ఉపాధ్యక్షుడు మధు శివ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు ప్రేమ్ సాయి, సతీష్, శ్రీకాంత్, వెంకటేష్, వేణు, శివ, ధనరాజ్, కుమార్, ప్రేమ్, సూరి, క్రాంతి, దాసి, నవీన్, లడ్డు, చరణ్, గౌరీ, దశరథ్, సత్యయ్య, సతీష్ బాబు, శేఖర్ తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ--ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటారు.

# ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు





**జనసముద్రం । అక్టోబర్ 20 । జవహర్ నగర్**

ఉత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి

జవహర్ నగర్: ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల కావ్య, సంగీత రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, రెడ్డి శెట్టి మహేష్, బండి నవీన్ గౌడ్‌తో పాటు అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరీష్ రెడ్డి, డి. మధు, హరిబాబు గౌడ్, టీ. యాదగిరి గౌడ్, పుట్ట కన్నా రెడ్డి, బి. సురేష్, గణేష్, ఏ. అనిల్, సతీష్ గౌడ్, పి. అనిల్, జమాల్పూర్ శివ, టీ. అనిల్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఆర్. ప్రవీణ్ గౌడ్, జి. ప్రవీణ్ గౌడ్, కె. పవన్ గౌడ్, అజయ్ రెడ్డి, డి. అభిషేక్, ఆర్. నవీన్ గౌడ్, డి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

**●త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుపార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలనిపిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట,జిల్లా నాయకులు, సర్పంచులు ఉప సర్పంచ్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం,

•శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

•జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21, 2026:





సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం, నావికాదళం, వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా, దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, పోలీసు శాఖ నిరంతర కృషి, అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను, నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సామాజిక బాధ్యత, పౌర స్పృహతో నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో సమస్యలను తగ్గించి, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, (ఐపీఎస్), మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్‌పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా, మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని, ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత ఆశయం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అంకితభావంతో పని చేస్తారని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతీ పోలీస్, సైనిక జవాను త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. విధులలో ఉండే సిబ్బంది అంతా పూర్తి మనస్ఫూర్తిగా, అంకితభావంతో పని చేస్తూ పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ స్థానానికి తొలి నామినేషన్ దాఖలు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 21;



కారంపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి బుధవారం మొదలైంది. మండల పరిషత్ కార్యాలయంలో (ఎంపీటీసీ) స్థానానికి బుధవారం సాయంత్రం తొలి నామినేషన్ దాఖలైంది. కారంపూడి మండలంలోని చిన్న కోదమగుండ్ల గ్రామంలో యాదవ్ సామాజిక వర్గానికి చెందిన గురుమెల్ల సౌజన్య(27), భర్త సాంబశివరావు చిన్నగార్లపాడు ఎంపీటీసీ గా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రిటర్నింగ్ అధికారి కే. వి.ఎన్ ఉపేంద్ర కుమార్ కి మొదటి నామినేషన్ పత్రాలను సమర్పించారు. కారంపూడి మండలం లో మొదటిరోజు ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ లు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా సీఐ భాస్కరరావు, ఎస్ఐ వాసు పర్యవేక్షణలో భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి - ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్

జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 21/ ద్వారకా తిరుమల



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ద్వారకా తిరుమల పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల ఎస్ఐ టి. సుధీర్ మాట్లాడుతూ.. ప్రశాంతమైన ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగవద్దని, బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని, నేరం రుజువైతే జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికలు వస్తాయి పోతాయి కానీ ఒక్క క్షణం ఆవేశంలో చేసిన తప్పు ఏళ్ల తరబడి వెంటాడుతుందని, ప్రతి ఎన్నికల సమయంలో బైండోవర్ కు హాజరు కావాల్సి వస్తుందని తెలిపారు. గొడవ పడేవాడు గొప్పవాడు కాదని, గొడవను ఆపేవాడే నిజమైన గొప్పవాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలతో రావణాసురుని ప్లెక్సీ దహనం

- దహనం చేసిన ఆరుగురుపై కేసు నమోదు

-రెచ్చగొట్టే చర్యలు అశాంతి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

--ఏసీపి సదానందం

జనసముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 21: (కోహెడ ప్రసాదరావు)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలతో కూడిన రావణాసురుని ప్లెక్సీ నీ తగలబెట్టిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన ఇది. మండలంలో సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో మంగళవారం దసరా వేడుకల సందర్భంగా హనుమాన్ గుడి వద్ద ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు ఏసిపి సదానందం వివరించారు. గ్రామంలో అశాంతిని సృష్టిస్తూ వర్గవైశ్యమ్యాలను రెచ్చగొట్టేలా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఫోటోలతో కూడిన ప్లెక్సీని రావణాసురుని రూపంలో కోహెడలోని మణికంఠ ప్లెక్సీ ప్రింటర్స్ లో ఎండి ఆరిఫ్ అనే వ్యక్తి సహాయంతో తయారు చేయించి, గ్రామానికి చెందిన పోతరవేని రాకేష్, లోనే హరీష్, మోతుకూరు శ్రీకాంత్, గోండా అజయ్ కుమార్, బండ అభిషేక్, అనే వ్యక్తులు సదర్ ప్లెక్సీని నిప్పు పెట్టి దహనం చేశారని తెలిపారు. అంతేకాకుండా ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మధ్యమాలలో పోస్ట్ చేసి ప్రజల మధ్య పగలు, విద్వేషాలు పెంచే విధంగా గొడవలు సృష్టించేలా ప్రసారం చేశారని ఏసీపీ సదానందం వివరించారు. గ్రామ సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో అశాంతిని సృష్టించేలా వర్గ వైశమ్యాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం హెచ్చరించారు. ఎసిపి సదానందం వెంట సీఐ శ్రీధర్, ఎస్సై అభిలాష్ ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో 8 నామినేషన్ల స్వీకరణ

ఎన్నికల అధికారి జి. స్వాతి వెల్లడి

మొగల్తూరు అక్టోబర్ 21 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి



మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో బుధవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు మొగల్తూరు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి స్వాతి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 9 నామినేషన్ల లో నాలుగు జనసేన నాలుగు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను వేయటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిహెచ్ త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్ మరియు ఎంపీడీవో కార్యాలయ సూపర్నెంట్ ఎన్ఎస్ ఎన్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు మేడిది నవీన్ కిరణ్, నూకల వెంకట సూర్యనారాయణ, మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను నరసాపురం డి.ఎస్.పి మేక సుధాకర్ రావు పరిశీలించారు., నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి. వాసు, ఏ.ఎస్.ఐ. కేత నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమర పోలీసుల సేవలకు లయన్స్ క్లబ్ ఘన నివాళి..

•కుషాయిగూడ పోలీసులను సన్మానించిన డిస్ట్రిక్ట్ 320 సి ప్రతినిధులు

•మల్కాజిగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా

21 అక్టోబర్ (జన సముద్రం న్యూస్ ):



దేశ రక్షణలో, ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమర పోలీసుల సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసుల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను, సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన భారత పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

పోలీసుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసుల సంక్షేమం, ప్రజా సేవల పట్ల లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు.

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పోలీసుల సేవలను గుర్తించి సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 320 సి ప్రథమ ఉప గవర్నర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్ మండా, ద్వితీయ ఉప గవర్నర్ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లయన్ కళ్లెం మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి లయన్ శ్రీనివాసరావు, చీఫ్ కోఆర్డినేటర్ గుడిగంటల రాములు, ప్రోగ్రాం కమిటీ జిల్లా చైర్‌పర్సన్ లయన్ శేఖర్ మోరే, జోన్ చైర్‌పర్సన్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, పిఎస్టి ఫోరం కోఆర్డినేటర్ లయన్ నాంపల్లి రూపారెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, లయన్ నాంపల్లి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మీమూర్తి, నాగన్న, రాఘవరెడ్డి, దత్తు, పెద్ది నాగరాజు, కృష్ణవేణి, కలకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో భక్తుల పాదయాత్ర

•సరిపల్లి రోడ్డులో మాలాధారణ భక్తులు మరియు బోణాల భక్తుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 21,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, అయ్యప్ప, భవాని మాల ధారణ స్వాములు, భవానీలు, బోణాలను ధరించిన భక్తుల భారీ ఆధ్యాత్మిక ర్యాలీ ఆధ్యాత్మిక సాగరాన్ని తలపించింది. సరిపల్లి రోడ్డు మొదలుకొని బయ్యనగూడెం జాతీయ ప్రధాన రహదారి మీదుగా నాలుగువేల మందికి పైగా భక్తులు నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. రింగ్ రోడ్డు గ్రామాలుగా పిలవబడే ఊళ్ళలో పది రోజులు పాటు కనకదుర్గమ్మ ఆలయాలతో పాటుగా దసరా శిబిరాలు గ్రామ దేవతల ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, వ్రతాలను ఆచరించిన భక్తులు స్వాములు, భవానీలు 11వ రోజున చేపట్టిన ఆధ్యాత్మిక ర్యాలీలో అమ్మవారి శరణు ఘోష, అయ్యప్ప స్వాముల శరణు చేస్తూ వేలాదిమందిగా పాల్గొన్నారు.



# అన్నదానంతో ఆధ్యాత్మిక సేవ..

# భవాని నగర్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

•అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్

మల్కాజిగిరి 21 అక్టోబర్ (జనసముద్రం న్యూస్):



మల్కాజిగిరి నియోజకవర్గం మీర్జాలగూడ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ ఉప్పలమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

దేవాలయాల్లో నిర్వహించే పూజలు, అన్నదాన కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతాయి. అన్నదానం ద్వారా భక్తులకు ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మధు భవాని, ప్రెసిడెంట్ కె. సత్యనారాయణ, దిలీప్ కుమార్, ఉదారి సత్యనారాయణ యాదవ్, ఎస్. రవి, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21

దసరా నవరాత్రుల సందర్భంగా స్థానిక డౌన్ మార్కెట్ లో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చీరలు, నగదు మాలను వేలంపాట నిర్వహించగా రూ. 3 లక్షల 17 వేలకు భక్తులు దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి ని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు జరిపారు.



# పెళ్లి కుమారుడుగా ముస్తాబైన ద్వారకాతిరుమలేశుడు

●శ్రీ మహావిష్ణు అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

**జనసముద్రం న్యూస్ / ఏలూరు జిల్లా/ అక్టోబర్ 21/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆశ్వయుజ మాస తిరు కళ్యాణ మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.క్షేత్ర సంప్రదాయం ప్రకారం ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు సందర్భంగా శ్రీ స్వామివారిని శ్రీమహావిష్ణువు అలంకారంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. శంఖు, చక్ర, గదాధారియై సాక్షాత్తు వైకుంఠనాథుడే దిగివచ్చాడా అన్నట్లుగా ఉన్న స్వామివారి రూపం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.అనంతరం శుభ ముహూర్తాన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పెళ్లి కుమారుడిగా, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పెళ్లి కుమార్తెలుగా అలంకరించారు. ఈ వేడుక కోసం నిత్యాకళ్యాణ మండపాన్ని రంగురంగుల



పచ్చి పూలతో కనుల పండువగా ముస్తాబు చేశారు. ప్రకృతి సిద్ధమైన పుష్పాల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళవాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో వేడుక కనుల పండువగా సాగింది.కళ్యాణోత్సవాలు ప్రారంభం కావడంతో ద్వారకా తిరుమల క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు ప్రముఖ కళాకారులచే



అన్నమయ్య సంకీర్తనలు, హరికథలు మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయి.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన అధికారులు, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేశారు. రానున్న వారం రోజుల పాటు ఆలయంలో వివిధ వాహన సేవలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి స్వామివారిని అమ్మవార్లను గజవాహనంపై కొలువుతీర్చు క్షేత్ర పురవీధుల్లో భక్తులకి దర్శనమిచ్చారు.

# ఘనంగా జమ్మి చెట్టు పూజ రావణ దహనం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి.**

హుజూర్ నగర్ పట్టణంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్నగర్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జమ్మి చెట్టు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినారు జమ్మి చెట్టుకు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఆరు ఆరోగ్యాలతో కలగాలని పూజా కార్యక్రమాలు నిర్వహించినారు అనంతరంచెడుపై మంచి సాధించి ప్రతి ప్రతి విజయానికి పత్రికగా రావణ దహనం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు భక్తులు పాల్గొన్నారు





# నర్సాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో సమీక్ష సమావేశం

●ఎన్నికల నిర్వహణపై అనుసరించాల్సిన పద్మవ్యూహం పై చర్చ

**నరసాపురం అక్టోబర్ 21 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు , కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు , డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి



మురళీకృష్ణ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.
రాబోయే మున్సిపల్, సర్పంచ్, ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘనవిజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన ఎన్నికల వ్యూహాలు, ప్రచార కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,



చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని నిర్ణయించారు. కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేసి మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల అఖండ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

# అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ కన్నాపురం ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్

●భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గొడవర్తి. విద్యాసాగర్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 21,**





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల, కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులుగా పాకనాటి.సుగుణ పుష్ప , గడి.సామ్రాజ్యం , నామినేషన్ పత్రాలను కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, ఐ.సాయి రమేష్ , ఎంపీడీఓ కిరణ్ కుమార్ కు సమర్పించారు, ఈ నామినేషన్ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు , జనసేన పార్టీ , బిజెపి పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

●సిఐ కృష్ణంరాజు నాయక్
●ఎస్ ఐ గోల్కొండ శోభ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

స్థానిక సంస్థ ఎన్నికల సందర్భంగా పోలీసుల నిబంధనలు పాటించకపోతే ఎతటివారికైన ఉపేక్షించలేదని చర్యలు తప్పవని సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ షాపులు పేర్కొన్నారు బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలోని స్థానిక సంస్థ ఎన్నికల



నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు 21 నుంచి 23 తేదీ వరకు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశామని ప్రజలు రాజకీయ నాయకులు వాహనదారులు పోలీసులు సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు ఎన్నికల నామినేషన్ కేంద్ర వద్ద డోన్ కెమెరాలు సిసి కెమెరాలు గట్టి భద్రతలు ఏర్పాటు చేస్తామని ఎవరైనా అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పమన్నారు ఎంపీడీవో కార్యాలయం ఎటువంటి వాహనాలకు అనుమతి లేదన్నారు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు కొత్త వ్యక్తులు కనిపించిన వెంటనే అరెస్టు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు ఈ నిబంధనలు అందరూ పాటించాలని వారి కోరారు

# దసరా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా(అక్టోబర్20)జానసముద్రం**

దసరా పండుగ సందర్భంగా స్వగ్రామం కొండారెడ్డిపల్లికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆసిఫ్ అలీ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ ఆధ్వర్యంలో యువ సైన్యం సభ్యులు పోతగళ్ల శివ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా ముఖ్యమంత్రిని కలవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.



# గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

సీఐ కృష్ణంరాజు నాయక్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

ఎన్నికల సందర్భంగా గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు సోమవారం ఉదయం దీన్నే పాడు పంచాయతీలోని డి వడ్డేపల్లి బెస్తపల్లి హరిజనవాడ భరత్ రెడ్డి గారి పల్లి గ్రామాలలో కవాతు నిర్వహించారు లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కవాతు నిర్వహించారు అనంతరం డిన్నబాటు వడ్డేపల్లిలో గ్రామసభ నిర్వహించి ప్రజలతో మాట్లాడారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రామాల్లో గుంపులు గుంపులుగా చేరుకొని మద్యం సేవించి అల్లర్లు సృష్టించిన వెంటనే అదుపులోకి తీసుకొని



కేసు నమోదు చేస్తామన్నారు అంతే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివకుమార్, రామకృష్ణారెడ్డి గోల్కొండ శోభ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అమ్మవారి సన్నిధిలో భక్తిప్రపత్తులతో శమీపూజ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**

దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలోని అమ్మవారి వద్ద దసరాను పురస్కరించుకుని శమీ పూజను చేపట్టారు. వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు నిర్వహించిన ఈ పూజను భక్తులు





భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారితో పాటు స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకీసేవలో పాల్గొని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

# శ్రీ వేంటేశ్వరుని సన్నిధిలో ముగిసిన దసరా ఉత్సవాలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో దసరా నవరాత్రుల ముగింపు వేడుకలను కనులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వరునికి వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారితో పాటు స్వామివారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా స్వామివారికి భక్తులు టెంకాయలు, పండ్లు సమర్పించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా భక్తులకు



భారీ అన్నసమారాధన చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి భక్తిప్రపత్తులతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# శ్రీ జ్ఞానసాయి సన్నిధిలో దసరా ఉత్సవాలు....

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**

అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో విజయదశమిని పురస్కరించుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపుతో ముగిశాయి. శ్రీ దత్తసాయి గాయత్రి సహిత శ్రీ మహాలక్ష్మీ హోమ కార్యక్రమాన్ని మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 27రకాల ద్రవ్యాలతో అమ్మవారికి, జ్ఞానసాయికి విశేషాభిషేకాలు, సువర్ణ



పుష్పాభిషేకాలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనను నిర్వహించారు. బాబావారి మహా సమాధి ఉత్సవాలు చేశారు. శమీ పూజలు చేశారు. బాబావారి గ్రామోత్సవాన్ని వెండి పల్లకీలో చేపట్టారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండలంలో తొలిరోజు నామినేషన్లు నిల్

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో భాగంగా ఈనెల 21 22 23 తేదీలలో నామినేషన్లు వేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది అయితే తొలి రోజు బుధవారం ఒక్క నామినేషన్ కూడా వేయలేదు



టిడిపి నాయకులు గానీ వైసీపీ నాయకులు గానీ ఎంపీడీవో కార్యాలయానికి ఎవరు రాలేదు అయితే ఎన్నికల్లో భాగంగా పోలీసులు సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణమంతా సీసీ కెమెరాలు డోన్ కెమెరాలు చెక్పోస్టులు ఏర్పాటు చేశారు కొత్త వ్యక్తులు గాని లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో కనబడితే అదుపులోకి తీసుకుంటున్నారు ఏది ఏమైనా మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా వేయలేదు

# అవాంఛనీయ సంఘటనల నిర్మూలనకు పోలీస్ బందోబస్తు....

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మూలించేందుకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం తన పోలీసు బందోబస్తును ఎస్.ఐ సురేష్‌బాబు ఏర్పాటు చేశారు.




# పారదర్శకతా నీ చోటెక్కడ?

- ఎంపీటీసీ నామినేషన్లకు పాత్రికేయులకు ప్రవేశం లేదా?!

-- ఇదెక్కడి చోద్యం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**



స్థానిక ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో పారదర్శకత కరువైంది. పాత్రికేయులను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఎన్నికల కమీషన్ పేరిట దూరంగా ఉంచారు. దీనితో ఈ ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోయిందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇదెక్కడి చోద్యమని ప్రశ్నిస్తున్నారు. పారదర్శకత లేని ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరి గుట్టు...ఎక్కడ రట్టు అవుతుందోనని...ఈ కొత్త నిబంధనలను ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్నారని ఇదొక చోద్యంగా ప్రజలు పెదవి విరిస్తున్నారు.

# సమయపాలన పాటించని అధికారులు

**లక్షల్లో జీతాలు**
**అధికారులకు ప్రజా సమస్యలపై ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరు స్పందన కరువు**
**తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్**

**హైదరాబాద్ అక్టోబర్ 21**
సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విధులకు సరైన సమయంలో హాజరు కాలేకపోతున్నారని వీరు ప్రభుత్వ అధికారులు అని ప్రజలకు జవాబుదారులని పూర్తిగా మర్చిపోయారని తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్ ఆరోపించారు. సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు లేకుంటే నెలల తరబడి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పుతున్నారని మండిపడ్డారు.అధికారులు ఆఫీస్కు రాకుండా వాళ్ళ సొంత పనులు చేసుకుంటూ నెలలో కొన్ని రోజులే ఆఫీసుకు వస్తు విధులకు సమయపాలన కూడా పాటించడం లేదని పేర్కొన్నారు. అధికారులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ప్రజా సమస్యలపై అధికారులకు ఫోన్ చేసిన నిర్లక్ష్యంగా మాట్లాడడం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం స్పందన కరువైందని ఆయన తెలిపారు. పి ఆర్ ఓ సెక్షన్లో సైతం అధికారులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకుండా ఉండటం ఆఫీసు సిబ్బందితో కుంటి సాకులు చెబుతున్నారని చెబుతూ లక్షల్లో జీవితాలు తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల పిఆర్ఓ సెక్షన్లో వ్యవహరిస్తున్న అధికారుల విషయాన్ని కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళతానని సమయపాలన ప్రజలపై దురుసుగా ప్రవర్తించడం, విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని రైల్వే మంత్రిని కోరుతానని ఆయన తెలిపారు.

## దసరా పండుగ సందర్భంగా ఉప్పల్ లో పెద్ద ఎత్తున జరిగిన రవాణా దహన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు.



**హైదరాబాద్ అక్టోబర్ 21**
ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ పరమేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్, మాజీ కార్పోరేటర్ రజిత, కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి నర్సారెడ్డి తదితరులు..
ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ఒక అద్భుతమైన హితం తెలిపే పండుగ అని చెడు మీద మంచి సాధించే విజయానికి గుర్తుగా దసరా పండుగ ను ప్రజలు పెద్ద ఎత్తున చేసుకుంటారని ప్రజల జీవితాలలో మంచి జరగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్న అని అన్నారు.ఈ సందర్భంగా రవాణ దహన కార్యక్రమాన్ని మహేష్ కుమార్ గౌడ్ చేపట్టారు. నియోజక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 21**
కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు.
కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి.
కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి.
కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గారి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి గారు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.
కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్ గారితో పాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు.
మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా విద్యార్థిని డి. వర్షిణికి కూకట్పల్లి బిటెక్ ఫస్టియర్ రూ.15,000 ఆర్థిక సహాయం అందించిన బండి రమేష్

**కూకట్‌పల్లి అక్టోబర్ 21**
కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్‌లో ఉన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా విద్యార్థిని డి. వర్షిణికి కళాశాల విద్య కోసం రూ.15,000 (పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.




ఈ సందర్భంగా టిటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.
విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే గొప్ప ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, నరసింహ యాదవ్, ముస్తఫా, రమణ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా బండిరమేష్ గారి సేవా సంస్థ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తోంది.

# నామినేషన్ల వేళ ఖాకీల జులుం..!

**నామినేషన్ వేళ ఉద్రిక్తత..!**
**పుల్లలచెరువులో ఇరుపార్టీల మధ్య తోపులాట**
**వైసీపీ నేతలపై లాఠీచార్జి చేశారంటూ ఆరోపణలు..**
**రోడ్డుపై ధర్నాకు దిగిన నాయకులు, కార్యకర్తలు**

**జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 21 పుల్లలచెరువు**





మండల కేంద్రంలో నామినేషన్ల దాఖలు సందర్భంగా బుధవారం నాడు ఇరుపార్టీల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అది కాస్తా తోపులాటకు దారితీసింది. దీంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు ఆరోపించాయి. పోలీసుల తీరుపై వైసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
నామినేషన్లు దాఖలు చేసే సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన తమ పార్టీ నాయకులను అడ్డుకున్నారని, ఈ వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు ఆరోపించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, మరో పార్టీ నాయకులు, కార్యకర్తలపై కఠినంగా ప్రవర్తిస్తున్నారనే అభిప్రాయాన్ని కొందరు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులకు పోలీసులు మద్దతుగా వ్యవహరిస్తున్నారంటూ వైసీపీ శ్రేణులు విమర్శలు గుప్పించాయి. అయితే, ఈ ఆరోపణలపై పోలీసుల వివరణ తెలియాల్సి ఉంది.
రోడ్డుపై బైఠాయించి నిరసన
తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జి చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు రోడ్డుపై ధర్నాకు దిగారు. పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "పోలీసులు నశించాలి.. పోలీసుల జులుం నశించాలి" అంటూ నినదిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో మండల కేంద్రంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందని వైసీపీ నాయకులు పేర్కొంటున్నారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన పోలీసులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని,
ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు, వారి మద్దతుదారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతోపాటు, శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

## చెడుపై మంచి విజయం సాధించిన రోజే విజయదశమి...

**-ఘనంగా జమ్మిసవారీ వేడుకలు.**
**- వైభవంగా ముగిసిన విజయ దశమి వేడుకలు.**
**-పాలపిట్టను తిలకిస్తే సకల పాపాలు తొలగుతాయని విశ్వాసం.**

**కుందుర్పి అక్టోబర్ 21, జనసముద్రం న్యూస్ :**



చెడు పైమంచి విజయం సాధించిన రోజే విజయ దశమని, ఈ విజయానికి సంకేతమే విజయదశమని కుందుర్పి మండల ఆలయ ధర్మకర్త , ఆలూరి, సత్యనారాయణ శాస్త్రి అన్నారు. మంగళవారం దసరా శరన్నవరాత్రులులో భాగంగా పదవ రోజు స్థానిక చెన్నకేశవ స్వామి రామస్వామి దేవాలయంలో విశేష పూజలు చేపట్టారు. నేడు చివరి రోజు కాగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవంగా విజయ దశమి వేడుకలు చేపట్టారు. అనంతరం లక్ష్మణ, కోదండ రాముడు సమ్మేటి సీత పంచలోహ విగ్రహాలు ఉత్సవ మూర్తులను మరియు దుర్గా దేవి ప్రతిష్ట విగ్రహంను టాక్టర్ వాహనంపై అధిష్టింపజేసి పూలమాలలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని తప్పెట్లో మోదుతో మేళ తాళాలతో గ్రామ పురవీధుల గుండా స్థానిక శెమివృక్షం వరకు ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మకర్త మాట్లాడుతూ. రాముడు రావణుని పై గెలిచిన ఈ సందర్భమే పంచ పాండవుల వనవాసం వెళ్ళుతూ. శెమీ వృక్షంపై జమ్మి చెట్టు పై వుంచిన తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజే ఇది అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో 9 నవరాత్రులు సమరం చేసి వదించగా విజయానికి గుర్తుగా పదవరోజు ప్రజలందరూ పెద్ద ఎత్తున పండుగ చేసుకున్నట్టు ప్రతీతి. అంతే కాకుండా ఇవాళ పాలపిట్టను చూస్తే సకల పాపాలు తొలగుతాయని ప్రగాఢ నమ్మకం. శెమి వృక్షంకు పూజలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని విశ్వాసం కలదన్నారు. ధర్మకర్త శెమీ వృక్షం వద్ద ధనుస్సు విల్లు చేతబూని ధర్మసంస్థాపన కోసం నాలుదిశలు బాణం విడిచి అంబువేసి దశదిశ సల్పారు.ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండలమ్మ సన్నిధిలో ముగిసిన దసరా మహోత్సవాలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**





మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయి. శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, విజయప్రాప్తికి శ్రీ లలితా, రుద్ర హవనములు జరిగాయి. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు తూము రాజ్యలక్ష్మి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్-- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ కుంకుమ పూజ, హోమాల్లో పాల్గొన్నారు.

# పెంజెండ్రలో జోరందుకున్న వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**
నామినేషన్ వేసిన మొదటి రోజునే వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం బుధవారం పెంజంద్రలో ఊపందుకుంది. యువనేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బొప్పన రాము నాయకత్వాన వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థి జక్కుల అనీలా ప్రచారంలో కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి తమ మద్ధతును తెలియజేశారు. మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆశీస్సులతో బొప్పన రాము నాయకత్వాన గ్రామాన్ని సంక్షేమాభివద్ధి చేస్తామని వినీలా ప్రజలకు హామి ఇచ్చి...ఇంటింటికీ ఓట్లను అభ్యర్థించారు. మాజీ ఎంపీటీసీ పోలుకొండ వైదేహి, పోలుకొండ వైఎస్సార్ సీపీ నాయకులు నాంచారయ్య, పి.రాము, నత్త నరేష్, ముత్యాల భార్గవ్, సయ్యద్ గౌస్, నారగం లక్ష్మి కుమార్, పటాన్ నాజిర్ ఖాన్, షేక్ మహబూబ్ సుభాని, బాల యేసు, రేమల్లి డేవిడ్, రేమల్లి తాతబ్బాయి, గల్లా విష్ణు, బాసతాటి శ్రీకాంత్, గరికముకు కోటేశ్వరరావు, గల్లా కేశవ, నత్త భాను, నత్త వెంకటేశ్వరరావు,స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ఓటర్లు సహకరించాలి

**రెడ్డిచంద్రిక**

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**



స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఓటర్లు సహకరించాలని మండల ఎన్నికల అధికారి రెడ్డి చంద్రిక పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సబా భవనంలో రాజకీయ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఆమే పిలుపునిచ్చారు నవంబర్ 5వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎక్కడ గాని గుంపులు గుంపులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలన్నారు 21 నుంచి 23 వరకు నామినేషన్లు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు గుంపులు గుంపులుగా వచ్చిన తగిన చర్యలు తీసుకుంటామని సీఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు నామినేషన్ వేసే వారు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని గుంపులుగా నామినేషన్ కు రాకూడదన్నారు. గ్రామాలు వారిగా రిజర్వేషన్లు సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ క్రాంతి కుమార్ ,ఎంపీడీవో రెడ్డయ్య ఎస్పై గోల్కొండ శోభ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.**






మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు భక్తుల్ని అమితంగా ఆకట్టుకున్నాయి. శ్రీ దత్త సాయి శ్రీ శివాని కూచిపూడి నాట్యాలయం వారిచే కూచిపూడి నత్య ప్రదర్శన, లక్ష్మీ లీలా భాగవతారిణి వారిచే హరిక్థథా కాలక్షేపం, చల్లపల్లి వారిచే బాలనాగమ్మ పౌరాణిక నాటకం, శ్రీ వెంకటేశ్వర మహిళ భజన సమాజం మచిలీపట్నం వారిచే భజన, శ్రీ శివకేశవ భజన సమాజం వారిచే భజన వంటి కార్యక్రమములు జరిగినవి.
శ్రీ నటరాజ కళాక్షేత్ర కైకలూరు వారిచే కూచిపూడి నత్య ప్రదర్శనశ్రీ సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం వంటి సాంస్కతిక కార్యక్రమాలను భక్తులను అలరించాయి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## టిడిపి ని వీడి వైకాపా లోకి చేరిక

**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 21;**
మాచర్ల పట్టణంలోని వై.యస్.అర్.సి.పి కార్యాలయంలో, పట్టణ 24వ వార్డు మాజీ కౌన్సిలర్ తాళ్ళ కొండలు తెలుగు దేశం పార్టీని వీడి వై.యస్.అర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వై.యస్.అర్.సి.పి పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుధాకర్ రెడ్డి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం ఆర్టీసీ బస్టాండ్ లో ఎంక్వైరీ కే దిక్కులేదు

### పండుగ వేళ బస్టాండ్‌లో ప్రయాణికుల తీవ్ర అవస్థలు.. ప్రశ్నిస్తే బెదిరింపులు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 21,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లో విచారణ కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపంగా మారింది, దసరా పండుగ వేళ సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్ కిక్కిరిసిపోగా.. బస్సుల సమాచారం తెలిపే నాథుడే కరువయ్యాడు, ఎంక్వైరీ క్లర్క్ సమయానికి విధులకు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు, డ్యూటీకి ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే.. నా వెనుక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఉన్నారు, నన్నెవరూ ఏమీ చేయలేరు" అంటూ సదరు ఉద్యోగి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు, పండుగ పూట ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు ఉద్యోగిపై ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని కొయ్యలగూడెం ప్రజలు మరియు మండలంలో ఉన్న ప్రజలు , ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.




## దర్శిలో ఎస్సైపై వైసీపీ శ్రేణుల దాడి హేయమైన చర్య..ఎస్సై గాలి ఏడుకొండలుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



జీవి ఆంజనేయులు,
వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, అక్టోబర్ 21;**
– ఎస్సై ఏడుకొండలు స్వస్థలం శావల్యాపురం మండలం పొట్లూరు... కుటుంబసభ్యులకు ఫోన్ చేసి ధైర్యంగా ఉండాలని జీవీ కోరారు.
పోలీసులపై దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
పోలీసు సిబ్బంది మనోధైర్యం కోల్పోవద్దని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం అండగా ఉంటుందని జీవీ భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల మద్దతు పొందలేక అల్లర్లకు పాల్పడే ప్రయత్నాలను సహించేది లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కూటమి పూర్తి సహకారం అందిస్తుందని జీవీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. పోలీసులపై దాడికి పాల్పడిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అన్ని స్థానాల్లో అఖండ విజయం సాధిస్తారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు.



## 30వ వార్డు లో జరిగిన ఇంటింటి ప్రచారం పాల్గొన్న మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 21;**
మాచర్ల పట్టణంలోని 30వ వార్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా షేక్ జానీ బాషా ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాచర్ల టిడిపి పార్టీ అధ్యక్షులు కొమర దుర్గారావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి రిటర్నింగ్ అధికారి కిషోర్ నాయక్

**నెల్లూరు, అక్టోబర్ 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థుల ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తిచేయాలని దొరవారి సత్రం మండల రిటర్నింగ్ అధికారి కిషోర్ నాయక్ సూచించారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం, వైకాపా, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ నందు సూచించిన ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరిగేట్లు పార్టీ నాయకులు సహకరించాలని పేర్కొన్నారు. గురువారం నుండి జరిగే నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు అవసరమైన అన్ని పత్రాలతో నామినేషన్ వేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడి, శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని ముందుగానే తెలియజేశారు. పోటీ చేసే అభ్యర్థులకు ఆ పార్టీ నాయకులు ఎన్నికల నియమావళిని, నిబంధనలను వివరించాలని సమావేశంలో సూచించారు
నామినేషన్ వేసే అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో గోవర్ధన్, తాసిల్దార్ రాజేంద్ర, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## రొంపిచర్ల మండలం మాచవరం గ్రామం ఎంపీటీసీగా రోడ్డ అంజిరెడ్డి పోటీ




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, అక్టోబర్ 21;**
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన నిరంతరం మండలంలో కరువు సమస్యల పైన రైతాంగ సంస్థల పైన పేదల ప్రక్షాళ నిరంతరం ఎన్నో పోరాటాలు నిర్వహించారని భవిష్యత్తులో పోరాటాలరించేందుకు మరియు సిపిఐ బలపరిచిన సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి కి ప్రజలు ఓట్లు వేసి గెలిపించవలసిందిగా మనవి చేశారు. భవిష్యత్తులో మండల అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేయనున్నారని, రానున్న కాలంలో ప్రజా సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు అంజిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా మనవి చేశారు. నేడు అనగా 22.10.26 న ఉదయం 10 గంటలకి రొంపిచర్ల మండలంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, బుల్లెట్ సూర్య తదితరులు పాల్గొననున్నారు.

## నేడే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నామినేషన్ లు ప్రారంభం

### - ఈనెల 21నుంచి 23 వరకు నామినేషన్ల పర్వం కొనసాగింపు .

**కుందుర్పి , అక్టోబర్ 21,జనసముద్రం న్యూస్ :**
మండల రెండవ సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కుందుర్పి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21నుండి 23 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రిటర్నింగ్ అధికారి నామినేషన్లను స్వీకరిస్తారుఅని మంగళవారంఎఈఆర్ఓ మిడియాకు వెల్లడించారు.
ఈనెల 24న నామినేషన్ల పరిశీలన.
25న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్ల దాఖలు.
26న అప్పీళ్ల పరిష్కారం.
27న నామినేషన్ల ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన.
నవంబరం 03న 14 ఎంపీటీసీ స్థానాలు,ఒక జడ్పీటీసీ స్థానానికి పోలింగ్ నిర్వహిస్తారు.
05న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.
నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడమైనది. అభ్యర్థితో పాటు నామినేషన్ సమర్పించడానికి మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుంది. కార్యాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో వాహనాలు, అనధికార వ్యక్తుల ప్రవేశంపై ఆంక్షలు అమలులో ఉంటాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడమైనది. మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు ప్రత్యేకమీడియాపాయింట్ఏర్పాటు చేయడమైనదని, కుందుర్పి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎఈఆర్ఓ ఈ శంకర్ పేర్కొన్నారు.

## దేశ భద్రతకు పోలీసులే వెన్నెముక.. వారి త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం









**- కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజితా వేజెండ్ల**
**- పోలీసు అమరవీరుల త్యాగాలకు జోహార్లు.. ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం**
**- జోరువానలోనూ కవాతుతో అమరవీరులకు అశ్రు నివాళి.. పోలీసుల కర్తవ్యనిష్ఠకు, త్యాగనిరతికి నిదర్శనం**
**- మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆపరేషన్ త్రిశూల్: ఎస్పీ అజితా వేజెండ్ల**
**- పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది కలెక్టర్, ఎస్పీ భరోసా**
**- జిల్లాలో ఈ ఏడాది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది పోలీసుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేత**

**నెల్లూరు, అక్టోబర్ 21: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణే పరమ ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్వహించిన కవాతు, నివాళుల కార్యక్రమం పోలీసుల కర్తవ్యనిష్ఠకు, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచింది.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణలో, అంతర్గత భద్రతలో పోలీసులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, సురక్షితంగా జీవించేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.
ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి సమస్యలను అరికట్టడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం, విశ్వాసం మరింత పెరిగేలా స్నేహపూర్వకంగా సేవలందించాలని, బాధితులకు న్యాయం అందించడంలో చొరవ చూపాలని సూచించారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణత్యాగం చేశారని, వారి సేవలు, త్యాగాలు సమాజానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు.
జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల మాట్లాడుతూ, యూనిఫాం ధరించడం ఒక బాధ్యత అయితే, ప్రజలకు భద్రత కల్పించడం పవిత్రమైన కర్తవ్యమని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలు పోలీసు సిబ్బందిలో అంకితభావం, ధైర్యం, క్రమశిక్షణ,నిబద్ధతలను నిరంతరం గుర్తుచేస్తాయని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలపై అఘాయిత్యాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ఆపరేషన్ త్రిశూల్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. సమాజానికి హాని కలిగించే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంతో పాటు మహిళలపై జరిగే నేరాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలకు దారితీసే ఉల్లంఘనలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మూడు ప్రధాన అంశాలపై నిరంతర నిఘా, ముందస్తు చర్యలు, ప్రజల భాగస్వామ్యంతో సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని వివరించారు.
గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, ఇసుక మాఫియా, సైబర్ నేరాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీలు, డ్రోన్లు, సైబర్ నేర పరిశోధన పద్ధతులను వినియోగిస్తూ నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర సహాయక చర్యలు, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, వరదల సమయంలో ప్రజలను రక్షించడంలో పోలీసుల సేవలు ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, మానసిక స్థైర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయాన్ని సమర్థవంతంగా అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జిల్లాలో ఈ ఏడాది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది మంది పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమని స్పష్టం చేశారు.
అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది మంది పోలీసు సిబ్బంది కుటుంబాలకు కలెక్టర్, ఎస్పీ రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. అనంతరం కేవీఆర్ పెట్రోలు బంకు వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు దీక్ష, సౌజన్య, పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరికుంటపాడు ఎంపీపీ కూటమి అభ్యర్థిగా చంద్ర మధుసూదన్ రావును ప్రకటన

### మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానాన్ని సైతం కైవసం చేసుకుంటాం ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**నెల్లూరు, అక్టోబర్ 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయము నందు వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ని వరికుంటపాడు మండల ఎంపీపీ కూటమి అభ్యర్థిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రకటించారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. మండలంలో కూటమిని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనే దిశగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




వరికుంటపాడు మండలంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని, నాయకులు మరియు కార్యకర్తల ఐక్యతే కూటమి విజయానికి ప్రధాన బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసి, మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానాన్ని కూడా కచ్చితంగా కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
ఐకమత్యంతో ముందుకు సాగుతూ వరికుంటపాడు మండలంలోకూటమివిజయపతాకాన్నిఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## వైసీపీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు: నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వైసిపి నేతలను నమ్మి ఓట్లేసే పరిస్థితుల్లో ప్రజలు లేరని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు.గతంలో ఒకసారి జగన్ ను నమ్మితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. 14వ వార్డు అభ్యర్థి కువ్వారపు బాలాజీ, 17వ వార్డు అభ్యర్థి తిరుమల నాయుడు, 16వ వార్డు అభ్యర్థి కమ్మ కల్యాణిల బీ ఫారం పత్రాల అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అభ్యర్థులతో కలిసి సచివాలయానికి చేరుకుని.. వారికి బి-ఫారాలు సమర్పించారు.
ఓడిపోతామనే ముందే తెలిసి కొందరు వైసీపీ నేతలు తప్పులు ఉండే నామినేషన్లను దాఖలు చేశారని అన్నారు.కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనను సంప్రదించాలని అన్నారు.



## కాన్వెంట్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ అస్త వ్యస్థంగా ఉన్న ట్రాఫిక్




**- పట్టించుకోని ప్రభుత్వ(పోలీసు)యంత్రాంగం**
**- అడ్డ దిడ్డ మైన పార్కింగ్ తో ఇబ్బందులు పడుతున్న పాదచారులు మహిళలు పిల్లలు విద్యార్థిని విద్యార్థులు వృద్ధులు ద్విచక్రవాహనదారులు సైక్లిస్టులు**

జనసముద్రం న్యూస్,కాన్వెంట్ జంక్షన్,జ్ఞానపురం,విశాఖపట్నం,అక్టోబర్22,

జ్ఞానాపురం కాన్వెంట్ జంక్షన్ హోల్ సేల్ మార్కెట్ ప్రాంతం లో ఉన్న ట్రాఫిక్ రద్దీ తో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారా నీ చెబుతున్నారు,,ఎస్సార్ నుంచి కాన్వెంట్ జంక్షన్ వైపుగా ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు ఈ ప్రాంతం వైపుగా ప్రయాణించలాంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని వెనుకనుంచి వచ్చే భారీ వాహనాలను వోల్ సేల్ మార్కెట్ వద్ద నిర్లక్ష్యం గా వాహనాలను పార్కింగ్ చేయడం వలన వెనుక వైపుగా వొచ్చే వాహనాల భారీ నుంచి తప్పించుకొడానికి ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు,, ఈ ప్రాంతం వైపుగా రాక పోకలు సాగించే పాదచారులు,మహిళలు,విద్యార్థులు,చిన్న పిల్లలు,వృద్ధులు,,

ఈ ప్రాంతం వైపుగా రాకపోకలు సాగించడానికి ఆందోళన చెందుతున్నామని చెబుతున్నారు,, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బంది ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు,,ఇప్పటికైనా పోలీసులు సంభందిత ప్రభుత్వ సిబ్బంది అడ్డ దిడ్డముగ పార్కింగ్ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,,

## టీడీపీ అభ్యర్థులకు బీఫారంలు

నెల్లూరు, అక్టోబర్ 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

టీడీపీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మికి బీఫారం అందజేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు , శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి , పార్టీ నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిగా ఎంపీటీసీ
## మూడో స్థానం నుంచి ఇంజేటి లలిత కుమారి

మొగల్తూరు అక్టోబర్ 21 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి



మొగల్తూరు గ్రామములో మూడవ ఎంపీటీసీ అభ్యర్థిగా తాను కూటమి నాయకులు బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఎంపీటీసీ అభ్యర్థి ఇంజేట్టి లలిత కుమారి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి చిన్న, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆశీస్సులతో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. 2024లో పార్టీ ప్రారంభ దశలో ఎవరు ముందుకు రాని సమయంలో మొగల్తూరు మేజర్ గ్రామపంచాయతీ పార్టీ పెద్దలు ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన నిరుత్సాహపడకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికలలో మూడో నెంబర్ ఎంపీటీసీ ఎస్సీ మహిళ కావడంతో ఈసారి పార్టీ అధిష్టాన వర్గం తమకు సీటు కేటాయించిన కేటాయించకపోయినా పోటీలో ఉండడం ఖాయమని తెలిపారు. జనసేన పార్టీ బలపరిచిన కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉండడం ఖాయమని త్వరలో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.

## నామినేషన్లు సక్రమంగా వేయకుండా, స్వయంగా విత్ డ్రా అయిపోతూ టీడీపీ దౌర్జన్యాలు చేస్తోందని వైసీపీ నేతలు కొత్త డ్రామాలు మొదలు పెట్టారు.
## నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు, శాసన మండల సభ్యుడు బీద రవిచంద్ర.

నెల్లూరు, అక్టోబర్ 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

మంత్రి నారాయణ కార్పొరేషన్ ఎన్నికల్లో దౌర్జన్యం ప్రదర్శిస్తే వైసీపీ తరపున ఒక్క నామినేషన్ పడుతుందా?

గెలవలే,అనవసరంగా కార్పొరేషన్ ఎన్నికల్లో ఇరుక్కున్నామని నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థులు విత్ డ్రాలు చేసుకుంటున్నారు.

నామినేషన్ పత్రాలు సరిలేక వైసీపీ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి

తమ అసమర్థతను కప్పిపుచ్చి తెలుగుదేశం పార్టీపై నిందలు వేయడం, ప్రతీది వివాదాస్పదం చేయడం వైసీపీ నేతలకు తగదు.

నూటికి నూరుశాతం స్థానికసంస్థలను కూటమి పార్టీలు గెలిచేలా ప్రజలు ఆశీర్వదించాలి.

ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లారు, బీసీ రిజర్వేషన్ లను నిలిపివేయాలని న్యాయస్థానాల్లో పిటిషన్ లు వేశారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుచున్న మేయర్,మునిసిపల్ ఛైర్మన్, అభ్యర్థులకు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బీ ఫామ్ పత్రాలను టిడిపి జిల్లా అధ్యక్షులు,శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి రమేష్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ధర్మవరపు సుబ్బారావు, పనబాక భూలక్ష్మి, నన్నేసాహెబ్ తదితరులు హాజరయ్యారు.

**ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ**

కూటమి ప్రభుత్వ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దబడుతోంది.

2.5 సం.ల కూటమి ప్రభుత్వ పాలనలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందాయి.

దేశంలోనే గొప్ప రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని మంత్రి నారాయణ కృషి చేస్తున్నారు.

మున్సిపాలిటీలను నగరాలకు ధీటుగా మంత్రి నారాయణ తీర్చిదిద్దుతున్నారు.

నెల్లూరు నగరంలోని చిన్న సమస్యను సైతం పరిష్కరిస్తున్నారు.

ఆనం రామ నారాయణ రెడ్డి నేతృత్వంలో ఆత్మకూరులో, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , నేతృత్వంలో బుచ్చిరెడ్డి పాలెం, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో పార్లమెంట్ పరిధిలోని అన్ని స్థానాలను గెలవబోతున్నాం.

కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ , మండల - జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తి చేసుకోవాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది.

కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి విజయం చేకూర్చాలి.

కేంద్ర నిధులతో అన్ని పంచాయతీలు, నగరాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వంకి ఇవ్వాలని ప్రజలను కోరుతున్నాము.

## తాటియాకులగూడెంలో వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు!
### - కూటమి ప్రభుత్వ పై ప్రజలలో వ్యతిరేకతకు నిదర్శనం

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమిల్లి, అక్టోబర్ 21 :





ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం పై విసుగు చెందిన ప్రజలు మరియు నాయకులు ప్రత్యామ్నాయంగా వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరారు.జీలుగుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు సందా ప్రసాద్, జిల్లా నాయకులు బోధ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, తాటియాకులగూడెం టౌన్ అధ్యక్షుడు నేర్సు నరేంద్ర సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. పార్టీలోకి కొత్తగా వచ్చిన నాయకులు, కార్యకర్తలకు నేతలు సాదరంగా పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీ కుటుంబంలోకి ఆహ్వానించారు.

కూటమి మోసాలు.. విస్మరించిన హామీలు:

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ ఎవరైనా అధికార పార్టీలో జాయిన్ అవ్వాలని చూస్తారు కానీ పోలవరం నియోజవర్గంలో అధికార పార్టీ నుండి ప్రతిపక్షంలోకి జాయిన్ అవ్వడానికి ప్రజలు క్యూ కడుతున్నారు అంటేనే కూటమి ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుంది అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో నూటొక్క రకాల హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు కూటమి సర్కార్, అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు:

సూపర్ సిక్స్ మోసాలు: ఎన్నికల సమయంలో ప్రతీ మహిళకు నెలకు 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? నేడు అర్హులైన మహిళలందరూ ఆ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది.

నిరుద్యోగ భృతి: ప్రతీ యువకుడికి ఉద్యోగం వచ్చే వరకు నెలకు 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని గాలికొదిలేశారు.

అధికారంలోకి రాగానే తొలి సంతకం దీనిపైనే అటూ ప్రగల్భాలు పలికిన నేతలు, నేడు ఆ ఊసే ఎత్తడం లేదు.

సంక్షేమ రంగం అస్తవ్యస్తం : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటివద్దకే అందిన సంక్షేమ ఫలాలు నేడు కనుమరుగయ్యాయి పింఛన్ల పంపిణీలోనూ కోతలు పెడుతూ పేదల పొట్ట కొడుతున్నారు.

జగనన్న పాలనే మళ్లీ రావాలి:

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో జరిగిన మేలును, పేద ప్రజల సంక్షేమాన్ని నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని నేతలు స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలకు, జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకుఆకర్షితులయ్యేతాటియాకులగూడెంలో కూటమి పార్టీల మోసాలను ఎండగడుతూ ఈ భారీ చేరికలు జరిగాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గోపవరంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు - క్రాఫ్ కోఆర్డినేటర్ వినోద్

జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా /అక్టోబర్ 21




ఏలూరు జిల్లా ముసునూరు మండలం గోపవరం గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గోపవరం గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, 112 లకు గానీ, గ్రామ పంచాయతీ సెక్రటరీ, మహిళా సంరక్షణ అధికారికి గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, బాల్యంలోనే వివాహం చేయడం వల్ల వారు విద్య, ఆరోగ్య హక్కులను కోల్పోతారని వివరించారు.కమ్యూనిటీ సోషల్ వర్కర్ కె. కృష్ణవేణి మాట్లాడుతూ... బాల్య వివాహాలను ప్రోత్సహించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.అనంతరం గ్రామ యువత, పెద్దలు కలిసి బాల్య వివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎల్ఐసి ఏ ఏ ఓ గా సతీష్ కుమార్ బాధ్యతలు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల, అక్టోబర్ 21:



**గార్లపాటి సతీష్ కుమార్.**
**ఎల్ ఐ సి ఏఏఓ.**

మాచర్ల లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ ఐ సి) శాటిలైట్ ఆఫీస్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గార్లపాటి సతీష్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సతీష్ కుమార్ ఎల్ఐసి ఆఫీసర్ గా శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాలి ఎల్ఐసి ఆఫీస్ నుండి మాచర్లకు బదిలీపై వచ్చారు. సతీష్ కుమార్ గురజాల, నరసరావుపేట, విజయవాడ పలు ఎల్ఐసి బ్రాంచ్ లలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. సతీష్ కుమార్ ను ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నాగేంద్రబాబు, డెవలప్మెంట్ ఆఫీసర్లు ఆర్ బిక్షాలు నాయక్, కొండా నాయక్, ఊటుకూరు సత్యనారాయణ, మారుతిరావు,ఏజెంట్లు దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఆఫీసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడి పెట్టి నష్టపోద్దని అన్నారు. ఎల్ఐసి లో జీరో వయసు నుండి 60 సంవత్సరాల వయసుగల వారికి అనేక స్కీములు ఉన్నాయని, ఆ స్కీం లలో పెట్టుబడి పెట్టి అధిక లాభాలు పొందాలని కోరారు. మీ కుటుంబం... మీ భవిష్యత్తు... మీ బాధ్యత అన్నారు. మీ కుటుంబానికి ఆర్థిక రక్షణ కోసం ఎల్ఐసి జీవిత బీమా ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమన్నారు.

## కొయ్యలగూడెం మండలంలోని ఎంపీటీసీ నామినేషన్లు పక్రియ



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్
ఈ.మనోహర్, అక్టోబర్ 21,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని ఎంపీటీసీ నామినేషన్లు మొదటి రోజు 9 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ఐ సాయి రమేష్ తెలిపారు, కన్నాపురం1 స్థానం నుండి 2 అభ్యర్థులు ,కన్నాపురం 2 నుండి 2 అభ్యర్థులు,పొంగుటూరుకి 1 అభ్యర్థి చొప్ప రామన్నగూడెంకి 1 అభ్యర్థి, సరిపల్లికి 3 అభ్యర్థులు, పత్రాలను అందించారన్నారు. 22 ,23 తేదీలు నామినేషన్లు సమర్పించవచ్చు ఐ.సాయి రమేష్ అన్నారు.

## చింతరాజు పల్లె ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21:



ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లె బీసీ మహిళ ఎంపీటీసీ స్థానానికి బొడ్డే వెంకటరమణ సతీమణి బొడ్డే విజయలక్ష్మి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్టు ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట మోహరించారు. మోహరించిన టిడిపి శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు.

### స్వేచ్ఛగా నామినేషన్లు వేయవచ్చు-
## రాజంపేట డిఎస్ పి వెంకటరామయ్య



ఒంటిమిట్ట: జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21:

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు ఎవరైనా స్వేచ్ఛగా వేసుకోవచ్చు అని రాజంపేట డిఎస్ పి వెంకటరామయ్య తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ కు సంబంధించిన పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు పోలీసులు బందోబస్తు లో పాల్గొన్నారు

# శ్రీ జ్ఞానసాయి సన్నిధిలో దసరా ఉత్సవాలు.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.
అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో విజయదశమిని పురస్కరించుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపుతో ముగిశాయి. శ్రీ దత్తసాయి గాయత్రి సహిత శ్రీ మహాలక్ష్మి హోమ కార్యక్రమాన్ని మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 27రకాల ద్రవ్యాలతో అమ్మవారికి, జ్ఞానసాయికి విశేషాభిషేకాలు, సువర్ణ పుష్పాభిషేకాలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనను నిర్వహించారు. బాబావారి మహా సమాధి ఉత్సవాలు చేశారు. శమీ పూజలు చేశారు. బాబావారి గ్రామోత్సవాన్ని వెండి పల్లకీలో చేపట్టారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే టీడీపీ - అరాచకానికి కేరాఫ్ వైసీపీ: పెరుమాళ్ళ వెంకట్రామయ్య

## వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిన పెరుమాళ్ళ వెంకట్రామయ్య



జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 21
అభివృద్ధి అంటే టీడీపీ – అరాచకానికి కేరాఫ్ వైసీపీ అని పెరుమాళ్ళ వెంకట్రామయ్య అన్నారు.మాచర్ల మండలం సుబ్బారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆయన వైసీపీ పార్టీని వీడి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో 10 వైసీపీ కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా పెరుమాళ్ల వెంకట్రామయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో మాచర్ల లో అరాచక శక్తులు రాజ్యమేలాయన్నారు. గతంలో మాచర్ల నియోజకవర్గం లో పిన్నెల్లి సోదరుల అండతో మండలానికొక దుర్మార్గుడు అక్రమాలు, అరాచకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు.గత వైసీపీ ప్రభుత్వంలో సొంతపార్టీ నేతలను కూడా పిన్నెల్లి అనుచరులు భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల లో ప్రశాంత వాతావరణం నెలకొందని, ఎన్నడూ లేని అభివృద్ధి మాచర్ల లో జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.టీడీపీ లో చేరిన వారిలో పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, పుణ్యమూర్తి గోవిందయ్య, పెరుమాళ్ళ ఏడుకొండలు,పెరుమాళ్ళ ఉషయ్య తదితరులు ఉన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారు రూపంలో దర్శనం



**-ఇది నవరాత్రులలో అత్యంత శక్తివంతమైన రోజు.**
**-చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ రూపం.**

కుందుర్పి, అక్టోబర్ 21, జన సముద్రం న్యూస్;
మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కుందుర్పమ్మ,కనక దుర్గమ్మ, కన్యకా పరమేశ్వరి ఆలయంలో పదవ రోజు మంగళవారం దసరా శరన్నవరాత్రులు చివరి రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అర్చకులు ఆధ్వర్యంలో సుందరంగా పుష్పాలంకరణ అలంకరించారు, వేద మంత్రాల నడుమ విశేష పూజలు చేపట్టారు.
ఈ సందర్భంగా అర్చకుడు, ఆలూరి, మహేష్, ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి లు మాట్లాడుతూ.
శ్రీ రాజరాజేశ్వరి దేవి విశిష్టత అవతారం విశేషం గురించి వివరించారు. ..
రాజరాజేశ్వరి అంటే రాజులకు రాజు అయిన ఈశ్వరునికే ఈశ్వరి. ఈ తల్లిని ఆదిపరాశక్తి, లలితా త్రిపుర సుందరి అని కూడా అంటారు . సకల సృష్టికి మూలం ఈ అమ్మవారే.
రూపం :
సింహాసనంపై కూర్చుని, నాలుగు చేతులతో పాశం, అంకుశం, చెరకు విల్లు, పుష్ప బాణాలు ధరించి ఉంటుంది.చేతిలో శ్రీచక్రాన్ని ధరించి, భక్తులకు అభయాన్ని, ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుంది.
ఈ రోజు పూజ వల్ల ఫలితం– విజయదశమి రోజు ఈ అమ్మవారిని దర్శిస్తే సకల దోషాలు, శత్రు భయం తొలగిపోతుంది– రాజయోగం, అఖండ ఐశ్వర్యం, విద్యా, ఉద్యోగంలో విజయం కలుగుతుంది. ఏ పని మొదలు పెట్టినా విజయం తప్పక వస్తుంది. అందుకే దీనిని విజయదశమి అంటారు.
పురాణ కథ.
మహిషాసురుని సంహరించిన తర్వాత అమ్మవారు శాంతి స్వరూపిణిగా, లోకానికి రాజ్ఞిగా రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చింది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ రూపం.



# శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.
దసరా నవరాత్రుల్లో భాగంగా మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి, అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విశేషాభిషేకాలను అందుకున్న అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# గుడివాడలో ఏడుగురు ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.
గుడివాడ నియోజకవర్గంలో ఏడుగురు ఎంపీటీసీ అభ్యర్థులు దాఖలు చేశారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదటి రోజు నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.స్వర్ణలత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎండీ ఇమ్రాన్ అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. మొదటి రోజు నామినేషన్లు సమర్పించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. గుడ్లవల్లేరు మండలంలో పెంజెంద్ర సెగ్మెంట్ నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థి జక్కుల అనిల, కూరాడ సెగ్మెంట్ నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థి గిరడ లక్ష్మి, డోకిపర్రు1 సెగ్మెంట్ నుంచి టీడీపీ అభ్యర్థి రాజులపాటి వెంకట లక్ష్మి, అదే సెగ్మెంట్ నుంచి అదే పార్టీకి చెందిన అభ్యర్థి జోగి శ్రీ చంద్రిక నుంచి నామినేషన్లను స్వీకరించినట్లు ఆర్వో స్వర్ణలత తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొప్పన రాము, పెన్నేరు ప్రభాకరరావు, టీడీపీ నాయకుడు వీరమాచినేని శివప్రసాద్ తదితరులు ఉన్నారు. అలాగే గుడివాడ రూరల్ నుంచి ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎంపీటీసీ నామినేషన్లను వేయలేదని అధికారులు తెలిపారు. నందివాడ మండలంలో ఎంపీటీసీ నామినేషన్లకు వచ్చేసరికి టీడీపీకి సంబంధించిన ముగ్గురు మాత్రమే వేశారు. పెద్ద లింగాల, పుట్టగుంట, దండిగానపూడి గ్రామాల నుంచి వేసినట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

# బొప్పన రాముతోనే పెంజెంద్రలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలు...

## ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కొడాలి నానికి కతజ్ఞతలు చెప్పిన అనీలా...





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.21.
వైఎస్సార్ సీపీ యువనేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బొప్పన రాముతోనే పెంజెంద్రలో ఎంపీటీసీగా గెలుపొంది వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామని ఎంపీటీసీ అభ్యర్థి జక్కుల అనీలా తెలిపారు. బుధవారం ఊరేగింపుగా తన నాయకులు, కార్యకర్తలతో వచ్చిన ఆమె నామినేషన్ వేస్తున్న సందర్భంగాగుడ్లవల్లేరులోవిలేకరులతో మాట్లాడారు. ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులకు కతజ్ఞతలు చెప్పారు. గ్రామాభివద్ధియే ధ్యేయంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలుకొండ వైదేహి, పోలుకొండ వైఎస్సార్ సీపీ నాయకులు నాంచారయ్య, పి.రాము, నత్త నరేష్, ముత్యాల భార్గవ్,సయ్యద్ గౌస్, నారగం లక్ష్మి కుమార్, పటాన్ నాజిర్ ఖాన్, షేక్ మహబూబ్ సుభాని, బాల యేసు, రేమల్లి దేవిడ్, రేమల్లి తాతబ్బాయి, గల్లా విష్ణు, బాసతాటి శ్రీకాంత్, గరికముకు కోటేశ్వరరావు, గల్లా కేశవ, నత్త భాను, నత్త వెంకటేశ్వరరావు,స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు.

# వృద్ధురాలిని హత్య చేసి ఒంటిపై బంగారం చోరీ

## - సూర్యాపేట జిల్లాలో దారుణం!



అక్టోబర్ 21, జన సముద్రం న్యూస్;
తెలంగాణరాష్ట్రంసూర్యాపేటజిల్లా హుజూర్‌నగర్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని ముదిరాజ్ బజార్‌లో మామిడి రాములమ్మ (65) అనే వృద్ధురాలను గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లారు.
బాధితురాలిని హతమార్చి సుమారు నాలుగు తులాల బంగారం ఆభరణాలను అపహరించినట్లు పోలీసులు ప్రాథమిక అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.
రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఇంతటి దుశ్చర్య జరగడం పట్ల స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పట్టణాల మధ్యలో, రద్దీ ప్రాంతాల్లోనే నివాసం ఉండే వృద్ధులకు కూడా రక్షణ లేకుండా పోవడం పోలీసు యంత్రాంగం వైఫల్యానికి అద్దం పడుతోందనిప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.
పగటిపూటే ఇలాంటి దారుణ హత్యలు జరిగి, దోపిడీలు విచ్చలవిడిగా సాగుతుంటే సామాన్యులు ఎలా బతకాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, ఆస్తుల కోసం దారుణాలకు ఒడిగట్టే హంతకులను ఏమాత్రం ఉపేక్షించకుండా కఠినమైన శిక్షలు అమలు చేయాలని, మహిళలకు మరియు వృద్ధులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# యువత జీవితాలు మత్తు బారిన పడటం అత్యంత బాధాకరం

## - డ్రగ్స్ కట్టడిలో ప్రభుత్వ, పోలీసుల వైఫల్యాలపై ప్రజల తీవ్ర ఆగ్రహం!



అక్టోబర్ 21, జన సముద్రం న్యూస్;
యువత జీవితాలు మత్తు బారిన పడటం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.
యువత మత్తుకు పూర్తిగా బానిసలు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున పలు చర్యలు చేపడుతున్నామని, డ్రగ్స్ కట్టడిలో రాష్ట్ర పోలీసుశాఖ పనితీరు ఎంతో బాగుందని ఆయన కొనియాడారు.
మెరుగైన పనితీరుతో రాష్ట్ర పోలీసుశాఖ జాతీయ స్థాయిలో తొలి స్థానం దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.
కేవలం సభల్లోనూ, సమావేశాల్లోనూ ప్రసంగాలు చేయడం వల్ల డ్రగ్స్ భూతం పూర్తిగా అంతం కాదని, రాష్ట్రంలో గల్లీ గల్లీకి గంజాయి మరియు డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతున్నా ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.
యువత భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్న డ్రగ్స్ డాన్లు మరియు అసాంఘిక శక్తుల వెనుక పెద్ద తలకాయల హస్తం ఉందని, పాలకుల అండదండల వల్లే మత్తు పదార్థాల దందాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.
రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో, యువతను కాపాడడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ఇలాంటి హేయమైన నేరాలకు పాల్పడే డ్రగ్స్ అక్రమ రవాణాదారులను మరియు మత్తు పదార్థాల విక్రయదారులను ఏమాత్రం ఉపేక్షించకుండా బహిరంగంగా కఠినమైన శిక్షలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చుక్కలనంటుతున్న ధరలతో అల్లాడిపోతున్న సామాన్యులు

## - గ్రామీణ కుటుంబాలపై పెనుభారంగా మారుతున్న ద్రవ్యోల్బణం!



అక్టోబర్ 21, జన సముద్రం న్యూస్;
రాష్ట్రంలో విపరీతంగా పెరుగుతున్న ధరలు పల్లె ప్రాంత ప్రజల కొనుగోలు శక్తిని పూర్తిగా దెబ్బతీస్తున్నాయని, సామాన్యుల బతుకులు భారంగా మారాయని వార్తలు వస్తున్నాయి.
కేంద్ర గణాంకాల అధికారిక లెక్కల ప్రకారం సెప్టెంబర్ నెలలో రాష్ట్రంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 6.44 శాతానికి పెరగగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా 7.21 శాతానికి చేరిందని వెల్లడైంది.
మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇదే సమయంలో రోజువారీ కూలీలకు వేతనాలు కూడా పెరగకపోవడం పట్ల సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ముఖ్యంగా ఇళ్లలో నిత్యం ఉపయోగించే ఉల్లి, టమాట వంటి కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.
ఈ ద్రవ్యోల్బణ పరిస్థితులు పండుగలను సైతం ప్రజలకు భారంగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది.
ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నిత్యావసర సరుకుల ధరలను అణచివేయడానికి, సామాన్యులకు మరియు కూలీలకు ఆర్థిక భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram